క్లుప్తంగా

దర్గా అభివృద్ధికి సహకరించండి

సిద్దవటం : మండలంలోని నేకనాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ ఖాదర్ బాబా షాహి ఖాద్రి దర్గా అభివృద్ధికి సహకరించాలని దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ దస్తగిరి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తులకు తాగు నీరు, విద్యుత్ సదుపాయం లేవని దాతలు, ప్రజాప్రతినిధులు స్పందించి దర్గా అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారం

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామం మల్లూరు క్రాస్ వద్ద తాగునీటి సమస్య రావడంతో సర్పంచ్ లక్ష్మీరెడ్డి స్పందించి పరిష్కరించారు. స్థానికులు సర్పంచ్‌కు సమస్యను విన్నవించగా ఆయన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు 7.5 హెచ్‌పీ మోటారు వేసి తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల సిమెంట్ విరాళం


ఆలయ నిర్మాణానికి లారీ లోడ్ సిమెంట్ ఇస్తున్న వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు : మండలంలోని వెంకటరెడ్డిపల్లె అరుంధతివాడ గ్రామంలో అమ్మవారి ఆలయ నిర్మాణానికి వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి రూ.2లక్షల విలువ చేసే సిమెంటును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిక్రిష్ణారెడ్డి, యానాదిరెడ్డి, నారాయణరెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, దమ్ము రఘు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సబ్సిడీతో టమాటాలు పంపిణీ

రాయచోటిటౌన్ : కిలో రూ. 50లకే ప్రజలకు టమాటాలు అందిస్తున్నట్లు రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇతర ప్రాంతాలలో రైతుల వద్ద నుంచి కిలో రూ.130కు కొనుగోలు చేసి ప్రజలకు రూ.50లకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, మార్కెట్ యార్డు ఏడీఏ త్యాగరాజు పాల్గొన్నారు.

హైస్కూలుకు బ్లాక్‌బోర్డులు అందజేత

రాయచోటి అర్బన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులు శనివారం లక్కిరెడ్డిపల్లె జెడ్పీ హైస్కూల్‌కు బ్లాక్‌బోర్డులను అందజేశారు. లయన్ మిక్కిలినేని ప్రసాద్ ఆర్థిక సౌజన్యంతో కొనుగోలు చేసిన బోర్డులను స్థానిక హరి పాపులర్ షూ కంపెనీలో పాఠశాల స్కూల్ అసిస్టెంట్‌కు అందజేశారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.ఎస్.హరినాథరెడ్డి, కోశాధికారి హరీష్‌చంద్ర, సభ్యులు నారాయణ రెడ్డి, నవీన్ కుమార్‌తో పాటు హరిపాపులర్ షూకంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి పనులు త్వరితగతిన పూర్తిచేయండి

రాయచోటి అర్బన్ : స్థానిక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బేపారి మహమ్మద్‌ఖాన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫయాజుర్ రహిమాన్‌లు అధికారులను కోరారు. శనివారం వారు ఆసుపత్రి అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యుడు మహేశ్వరరాజుతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు సుగవాసి శ్యామ్ కుమార్, అన్నాసలీం, కొత్తిమీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపా కేసులను రద్దు చేయాలి

రాయచోటి అర్బన్ : దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు, మేధావులపై అక్రమంగా బనాయించిన చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కేసులన్నింటిని వెంటనే రద్దు చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి సి.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్. రవిశంకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ముద్రించిన పోస్టర్లను శనివారం స్థానిక అంబేద్కర్ చిత్రపటం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.రెడ్డెయ్య, సహాయ కార్యదర్శి యం. రవిశంకర్, చైతన్య మహిళా సంఘం జిల్లాకార్యదర్శి ఆర్.ఝాన్సీలక్ష్మి, అడ్వకేట్ ఆదిరెడ్డి నాయక్, బీసీ సంఘంనేత ఆంజనేయులు, దళిత సంఘం నేతలు బండపల్లె రవి, పామయ్య, నారాయణ పాల్గొన్నారు.

200 మామిడి చెట్లు నరికివేత

రామాపురం : మండలంలోని కల్పనాయినిచెరువు పంచాయతీ అగ్రహారానికి చెందిన కె.రెడ్డెయ్య అనే రైతు 6 ఎకరాల్లో సాగు చేసిన 200 మామిడిచెట్లను గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి నరికి వేసినట్లు బాధితుడు తెలిపారు. మరో మూడేళ్లలో కాపు వచ్చే సమయానికి గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు న్యాయం చేయాలని కోరాడు.

వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలి

ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి


సంబేపల్లె:దేవపట్లలో వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్‌ఆర్ 74 వ జయంతిని సంబేపల్లె మండలం దేవపట్లలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, 104, 108, అర్హులందరికీ ఇళ్లు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఫీజు రియింబర్స్‌మెంట్ తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులతో పాటు మన ప్రాంతంలోని వెలిగల్లు, ఝరికోన, శ్రీనివాసపురం రిజర్వాయర్ నిర్మించిన ఘనత ఆ మహానేతకు దక్కుతుందన్నారు. రాయచోటి వాసుల దాహార్తి తీర్చారని, రింగ్‌రోడ్డు, ప్రభుత్వ పాలిటెక్నిక్‌తో పాటు ఎన్నో విద్యాసంస్థలు ఏర్పాటు చేశారన్నారు. రైతులను రాజును చేసింది వైఎస్‌ఆర్ అన్నారు. రైతుల గుండెల్లో నాడు రాజన్న, నేడు జగనన్నలకే స్థానం దక్కిందన్నారు. అలాగే శెట్టిపల్లె, గుట్టపల్లె, దుద్యాల, సంబేపల్లె గ్రామాల్లోని వైఎస్‌ఆర్ విగ్రహానికి ఆయా గ్రామ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో మహానేతకు సుస్థిర స్థానం

రాయచోటి అర్బన్ : పేదల గుండెల్లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాషా, వైఎస్సార్‌సీపీ మైనార్టీనేతలు హబీబ్‌ఖాన్, బేపారి మహమ్మద్‌ఖాన్‌లు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలోని వైఎస్‌ఆర్ విగ్రహానికి, అలాగే బస్టాండు సర్కిల్‌లోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, మార్కెట్‌కమిటీ చైర్మన్ వి.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు గౌస్‌ఖాన్, చాన్‌బాషా, అల్తాఫ్, ఆసిఫ్‌అలీఖాన్, రౌనఖ్‌హుస్సేన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

రాయచోటిటౌన్ : రాయచోటి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ వీసి రెడ్డెప్పరెడ్డి, ఏపీపీ టి. జగన్‌మోహన్‌రెడ్డి, రాయచోటి మున్సిపాల్టీ స్టాండింగ్ ప్రాసిక్యూటర్ ఎస్. తాహీర్, బి. నరసింహారెడ్డి, టీవీ రమణ, డి.రామ్ కుమార్, న్యాయవాదులు లోహిత, మధుమిత తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు మండలంలో..

గాలివీడు : మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ సృష్టికర్త వైఎస్సార్

చిన్నమండెం : పలు రకాల సంక్షేమ పథకాల సృష్టికర్త, పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. చిన్నమండెంలోని వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌అలీఖాన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, సర్పంచ్ నజీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత వైఎస్సార్

లక్కిరెడ్డిపల్లి : పేద ప్రజల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత వైఎస్సార్ అని లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు పేర్కొన్నారు. మూడురోడ్ల కూడలిలో వైఎస్‌ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, దస్తగిరి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి గజమాలను వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల శ్రేయస్సు గురించే తపించిన రాజన్న జనం మదిలో ప్రజల మనిషిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, నాయకుడు వెంకటసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


రామాపురం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి


చిన్నమండెంలో వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేస్తున్న జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డి


బస్టాండుసర్కిల్‌లో వైఎస్‌ఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు


రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న న్యాయవాదులు


గాలివీడు:గోరాన్‌చెరువులో వైఎస్సార్‌విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


లక్కిరెడ్డిపల్లి:వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

- ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు
- ఘనంగా వైఎస్సార్ జయంతి


గాంధీవిగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల ,వైఎస్సార్‌సీపీ నాయకులు

రైల్వేకోడూరు: ప్రతి ఇంటికి తాను ప్రవేశపెట్టిన పథకాలతో చేరువై.. రాష్ట్రంలో అభివృద్ధికి చిరునామాగా నిలిచి..ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచి పోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా పట్టణంలోని టోల్‌గేట్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పేదప్రజల పాలిట దైవంలా ఉండి వారి కష్టాలను తెలుసుకుని వారికోసమే ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు ప్రజల కోసమే తపించాడని కొనియాడారు. తాము అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పి ముఖ్యమంత్రిగా 2014లో ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలిసంతకం ఉచిత విద్యుత్ ఫైల్‌పై చేసిన మాట తప్పని నాయకుడు వైఎస్సార్ అన్నారు. నేడు వైఎస్సార్ ఆశయాలను ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని చెప్పారు. అనంతరం టోల్‌గేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, ఏపీటీడీసీ డైరెక్టర్ మందల నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, జెట్పీటీసీ రత్నమ్మ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు వైఎస్ అన్వర్‌బాషా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ సిహెచ్.రమేష్, మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ ముజీబ్, రౌఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీని అన్నపూర్ణగా మార్చిన వైఎస్సార్

పెనగలూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జలయజ్ఞం పథకంతో అన్నపూర్ణగా మార్చిన మహానేత వైఎస్సార్ అని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు అన్నారు. పెనగలూరు, చక్రంపేటలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. నాగిరెడ్డిపల్లిలో డ్వాక్రా మహిళలు సొంతంగా ఏర్పాటు చేసుకున్న వైఎస్ విగ్రహానికి వలంటీరు వనిత ఆధ్వర్యంలో గ్రామస్తులు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బీఎల్ నరసింహారెడ్డి, మండల కన్వీనర్ కేతా చక్రపాణి, పెనగలూరు సొసైటీ ఉపాధ్యక్షుడు పి.జయరామయ్య, సిద్ధవరం వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయ సలహామండలి మండల అధ్యక్షుడు సిద్ధవరం శ్రీనివాసులు రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

ఓబులవారిపల్లె: చిన్నఓరంపాడు అడ్డరోడ్డు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, సీనియర్ నాయకుడు పున్నాటి రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కా రమేష్ కుమార్‌రెడ్డి, వంకన దుర్గారెడ్డి, ఎంపీటీసీ జి.దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

మనుషుల్లో దేవుడు వైఎస్సార్

చిట్వేలి: సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందరికీ అందించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మనుషుల్లో దేవుడయ్యారని చిట్వేలి ఉపసర్పంచ్ చౌడవరం ఉమా మహేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రమణారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటరమణ, మైనార్టీ నాయకులు అన్వర్ బాషా, గులాం బాషా, నవీన్, హజరత్ రెడ్డి పాల్గొన్నారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట: పుల్లంపేట బైపాస్‌లోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి గజమాల వేసి భారీ కేక్‌ను కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జయశంకర్ నాయుడు, మండల కన్వీనర్ ముస్తాక్, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బీకే మణి, ఆలం గంగయ్య, రిజ్వాన్ పాల్గొన్నారు.


పెనగలూరు:చక్రంపేటలో నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి


ఓబులవారిపల్లె: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు


చిట్వేలి:వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పుల్లంపేట: భారీ కేక్‌ను కట్ చేస్తున్న ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఘనంగా దర్గాస్వామి జయంతి ఉత్సవాలు

రామాపురం : మండలంలోని నీలకంఠ్రావుపేట పంచాయతీ దర్బార్ సాయి నగర్‌లో శనివారం సద్గురు దర్గా స్వామి 93వ జయంతి ఉత్సవాలు సద్గురు దర్గా మాతాజీ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేఆర్ కండ్రికలో 'మన గ్రామం.. మన విశ్వవిద్యాలయం'

రైల్వేకోడూరు అర్బన్ : రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని వైఎస్‌ఆర్ ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో దత్తత గ్రామం కేఆర్ కండ్రికలో శనివారం ఉద్యాన కళాశాల అధికారులు మన గ్రామం మన విశ్వవిద్యాలయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పంటలసాగుపై రైతులకు సూచనలు ఇచ్చారు. అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ విశ్వేశ్వర రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విష్ణు, బి.శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

రామాపురం : బడికి వెళ్లకుండా ఇంటి వద్ద గల 0 –18 సంవత్సరాలు వయస్సు గల పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని అన్నమయ్య జిల్లా ఆర్డీఓ రంగస్వామి సూచించారు. మండలంలోని గోపగుడిపల్లె పంచాయతీ గ్రామ సచివాయంలో శనివారం వలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రాప్ అవుట్ పిల్లలు మండల వ్యాప్తంగా 1,160 మంది ఉన్నారని తెలిపారు. మండల ప్రత్యేకాధికారి సుస్మిత, ఎంపీడీఓ హైదర్‌వలి, ఎంఈఓ రామకృష్ణుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి వైఎస్సార్ విశేష కృషి

ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి


రాజంపేట రూరల్: అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

రాజంపేట రూరల్ : రాష్ట్రంలోని రైతులను రారాజులను చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు కొనియాడారు. మండల పరిధిలోని ఎర్రబల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కన రూ.60 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శనివారం వైఎస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా వారు ప్రారంభించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయం దండగ అంటే దివంగత వైఎస్సార్ వ్యవసాయం అంటే పండగ అనేలా చేశారని గుర్తు చేశారు. పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్, చెర్లోపల్లి, అత్తిరాల వైద్యాధికారులు ఎన్.శరత్‌కుమారెడ్డి, కె.భాగ్యవతి, అంబులెన్స్ వైద్యాధికారి శ్రావణ్‌కుమార్‌రెడ్డి, నందలూరు వైద్యాధికారి సిగ్నప్రణీత, జహీర్ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

ఒంటిమిట్ట : రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతు బాంధవుడిగా నిలిచిన ఒకే ఒక వ్యక్తి డాక్టర్ వైఎస్సార్ అని వైస్ ఎంపీపీ గెడ్డం జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

నందలూరులో..

రాజంపేట : మండలనేత అన్నం నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకలో వైఎస్సార్ విగ్రహానికి మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. జెడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ అమీర్, మండల జేసీఎస్ కన్వీనర్ కలీం, మాజీ ఎంపీపీ లక్ష్మీనరసయ్య, వైఎస్సార్‌సీపీ స్టేట్‌యూత్ జనరల్‌సెక్రటరీ నడివీధి సుధాకర్, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, అరిగెల సౌమిత్రి పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : సిద్దవటం మండలం భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, డేరింగుల శివయ్య, లక్ష్మీరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జవహర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్‌ఆర్

వీరబల్లె (రాయచోటిటౌన్) : ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ వైఎస్‌ఆర్ అని వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, సీనియర్ నాయకుడు గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, రాజంపేట నియోజక వర్గ యువనాయకుడు గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) అన్నారు. వీరబల్లె మండలం గుర్రప్పగారిపల్లెలో వైఎస్సార్ జయంతి వేడుకలో సర్పంచ్‌లు విజయలక్ష్మి, నాగిరెడ్డి, అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు మోడెం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట రూరల్ : పాత బస్టాండ్, ఆర్‌టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, నాయకులు నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చొప్పా యల్లారెడ్డి, గడికోట గుల్జార్‌బాషా, కొండూరు శరత్‌కుమార్‌రాజు, పసుపులేటి సుధాకర్, జేవీ కృష్ణారావు, వడ్డె రమణ, వెలగచెర్ల గంగిరెడ్డి, దాసరి పెంచలయ్య, దండు గోపీ, మిరియాల సురేఖ, పోలి మురళీరెడ్డి, నల్లబోతుల ఈశ్వరయ్య, పాపినేని విశ్వనాథ రెడ్డి, జీవీ సుబ్బరాజు, టైగర్ హుస్సేన్ పాల్గొన్నారు.


నందలూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి


ఒంటిమిట్ట: వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం


దేవపట్ల గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని దేవపట్ల గ్రామంలోని కట్టుగుత్తపల్లె, అసంజపల్లె, ఆవులవాండ్లపల్లె, దాసరికాలనీల్లో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మరింత మెరుగైన పాలన అందించేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి సత్వర పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ఇంటివద్ద తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా అందుతున్నాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగశ్రీలక్ష్మి, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, ఆవుల మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ వాసుదేవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వీరజవాన్ స్మారక పార్కు ఏర్పాటుకు కృషి


మొక్క నాటుతున్న ఇంటాక్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఒంటిమిట్ట : విధి నిర్వహణలో వీరమరణం పొందిన ల్యాన్స్ నైక్ కొండూరు యుగంధర్ రాజు స్మారకార్థం ఆయన విగ్రహం ఏర్పాటు చేసిన చోట స్మారక పార్కును ఏర్పాటు చేస్తామని భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ(ఇంటాక్) జిల్లా చాప్టర్ కన్వీనర్ కె.చిన్నపరెడ్డి, కో–కన్వీనర్ పి.వి సుబ్బారెడ్డి అన్నారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మండల పరిధిలోని రాచపల్లిలో ఇటీవల అమరుడైన వీర జవాన్ కొండూరు యుగంధర్ రాజు విగ్రహం వద్ద జగనన్న పచ్చ తోరణం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గౌరీ శంకర్, కొండారెడ్డి, కొండూరు జనార్దన్‌రాజు, కోటేశ్వరరావు, భారవి, వీర జవాన్ తండ్రి జైరామయ్య రాజు, తల్లి సరోజమ్మ, సోదరి ముప్పాళ గాయత్రి, సోదరుడు విశ్వనాథ్ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు గురుమోహన్‌రాజు, మాజీ సైనికుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

నేడు కంబాలకుంటలో గంగమ్మ తల్లి జాతర

పెనగలూరు: మండలంలోని సింగారెడ్డిపల్లి పంచాయతీ, కంబాలకుంట బీసీ కాలనీలో గంగమ్మతల్లి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మతల్లి ఆలయానికి ద్వితీయ సంవత్సరం వేడుకలలో భాగంగా ఈ జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.